

# విషనాగులు

కొసనం మహేశ్వరరావు

గొల్లసావిడి దొడ్డి అంతా ఉడికిపోతున్నది. ఎన్నికల్లో తమవర్గానికే తిరుగు లేని గెలుపు భించాలంటే ఏం చేయాలో ఎవరికితోచిన అభిప్రాయాలు వారు చెబుతున్నారు.

ఆ వర్గానికి నాయకుడుగా చెలామణీ అవుతున్న పానకాలు అందరూ చెబుతున్న అభిప్రాయాలను వింటున్నాడు. తలూపుతూ శ్రద్ధగా వాటి పూర్వాపరాలు, పరిణామాలను గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

"మనకెదురు నిలవడానికి ఎన్ని గుండెలు, ఎన్ని గుండెలు..." పానకాలుకు కుడిభుజం అనబడే కనకయ్య అన్నాడు.

"అవునవును...' ఎన్ని గుండెలు. దొరా." పానకాలుకు మంత్రి అనబడే లోకం అన్నాడు. అతని పూర్తి పేరు లోకనాధమే అయినా అందరూ అతన్ని లోకం అనే పిలుస్తారు; అలా అంటేనే తెలుస్తుంది.

"అవును దొరా. ఎన్నడైనా ఎదుగుండామా. ఇంతకీ వాళ్ళధైర్యాన్ని మెచ్చుకోవాల..." పానకాలుకు కాళ్ళు పిసుకుతూ అన్నాడు ఆంజనేయులు ఆశ్చర్యంగా బుగ్గమీద చేయి వేసుకొని, ఆంజనేయులంటే పానకాలుకు అత్యంత నమ్మకస్థుడు, భక్తుడు, సేవకుడు. ఈ విషయం ఊళ్ళో అందరకూ తెలుసు.

"ఛ నోర్ముయ్..." పానకాలు కస్సుమన్నాడు. "వాళ్ళందర్నీ మూడు చెరువుల నీరు తాగించనూ? ఆ రామయ్యను, వాడి బంటు రావును వధ చేస్తే పీడాపోతుంది."

ఆంజనేయులు నిజంగా నోరు మూసుకొని 'ఏమిటి, దొర ఇట్టంటాడు...' అని బుఱ్ఱగోక్కున్నాడు. 'ఎందుకు దొరా?' అన్నట్లు చూశాడు.

"నా ముందే వాళ్ళ ధైర్యాన్ని మెచ్చుకుంటున్నావ్...ఛ..." అన్నట్లు తలవిదిలించాడు పానకాలు.

లోకం ఆమాటే వివరించాడుఆంజనేయులుకు.

'అవును దొరోయ్ ...' ఆంజనేయులు అనబోయీ అనలేకపోయాడు. అంత భయం దొరంటే అతనికి.

అందరూ పానకాలువైపే కళ్ళప్పగించిచూస్తున్నారు. సగం కళ్ళు మూసుకొని పానకాలు ఏకాగ్రతతో ఆలోచిస్తున్నాడు. మధ్య మధ్య నుదురు కడలి తరంగాల్లా కదులుతున్నది. కుడికాలు మీద ఎడంకాలు వేసి, రెండు చేతులతో ఆ కాలికి బంధంవేసి ఊయల్లా మెల్లగా ఊగుతున్నాడు.

అలసిపోయిన పగలు ఆవలిస్తున్నది. పడమటి కాంత కనకాంచిత వలువలు సింగారించుకుంటున్నది. ప్రయాణం వలన కలిగిన అలుపు తీర్చుకోవడానికి సప్తాశ్వరథాధినేత చందన స్నానం చేస్తున్నాడు. పక్షులు పాడుకుంటూ గూళ్ళకు చేరుకుంటున్నాయి. ఆకాశానికి చిల్లులు పడుతున్నట్లు ఒక్కొక్క నక్షత్రమే మిణుకు మిణుకుమని మిటకరించి చూస్తూంటే రేరాజు ప్రేయసితో కజ్జాలాడినట్లు మొహం కందకడ్డ చేసుకొని చికాగ్గా అడుగులో అడుగు వేసుకొని వస్తూంటే పయోదాంగనలు సరసాలాడి అతని కోపానికి ఉపశమనం కలుగజేస్తున్నాయి.

'మూన్‌కార్' రోవర్‌పై యాత్రికులు చుట్టూ తిరుగుతున్నా, చంద్రనౌక 'ఫాల్కన్' తన వీపు మీద కూర్చున్నా చంద్రుని దృష్టిఅంతా ముఖ్యా రాజకీయాలతో, పదవీకాంక్షలతో దురాలోచనలు చేస్తున్న పానకాలు బృందంమీదే వుంది. 'అద్భుతమైన విజ్ఞానాన్ని సాధించుకున్న మానవుడు ఒక ప్రక్క జాతిపేరిట, పదవీకాంక్షలపేరిట జరుగుతున్న అన్యాయాలు, మరొక ప్రక్క ఏమిటా' అని మరుమామ మస్తిష్కం వేడెక్కిపోతున్నది. అపోలో తన చుట్టూ తిరుగుతుంటే ఉత్సాహంగా వున్న శశాంకుని మనస్సంతా గొల్లసావిడి దొడ్డిమీదే వుంది. రెప్ప వేయకుం అలాగే చూస్తున్నాడు.

సీసాల మూతలు ఝుయ్ మంటున్నాయ్ గ్లాసుల గలగలలు ప్రారంభమైనాయి.

"అ...దు...గో..." ఒకడన్నాడు.

"ఏమిటి?..." ఒకరు అదుర్దాగా ప్రశ్ని చారు.

"పా...ము..."

"ఆఁ పామే? ఎక్కడ?..."

"అంత భయమెందుకురా......" కనకయ చేతిలో బ్రాండీ సీసా ప్రక్కన పెట్టి అన్నాడ

"ఎక్కడ...ఏదీ... చూపించండి ... ఒక దెబ్బతో..." ఆంజనేయులు కఱ్ఱ తీసుకొ

అంటూ, తూలి పడిపోయాడు.

మధుపానానికి విఘ్నం ఏర్పడింది.

"ఛ...నాయాళ్ళు......" పానకాలు కస్సుమన్నాడు... "ఎక్కడరా పాము......?" ఎర్రబడిన అతని కళ్ళే బుస కొడుతున్నాయి.

"అదుగో... నడికొప్పుమీద ... పడగ విప్పి ఆడుతోంది..."

"నడికొప్పుమీదే..."

అందరూ కళ్ళు మిటకరించి మరీ చూశారు.

"కిందకి దిగు నాయాల ... ఒక దెబ్బతో సఫా..." ఆంజనేయులు మాట కూడా తూలిపోతున్నది. గాలిలో కర్రను అటూ ఇటూ త్రిప్పాడు.

"ఎలా ధగ ధగా మెరుస్తోందో..."

"పామేనా..." పానకాలు అనుమానంగా అన్నాడు.

దొర అనేసరికి అందరికీ అనుమానం కలిగింది. కళ్ళింతచేసి పరిశీలనగా చూశారంతా.

"పామే.. సందేహంలేదు...పడగవిప్పి ఎలా ఆడుతోందో ... ధగధగా మెరిసిపోతుంది..." తలొక విధంగా అన్నారు.

అందరూ అంటున్నారు. కనుక పామే అని నిర్ధారణ చేసుకున్నారు ఎవరిమట్టుకు వారు.

"ఎవరో ఒకరు చావడం తప్పదు..." అనుకొంటున్నారు. ఎవరికి వారికే భయంగా ఉంది.

"పాముల పాపయ్యను పిలవండొహో..." పానకాలు ఆజ్ఞాపించాడు.

"ఎట్టా దొరా పోయేది...? బయటికి పోవా అంటే సావిట్లోంచే పోవాల...!" అంజనేయులు భయంగా అన్నాడు.

"గోడకూడా మహాఎత్తుగా ఉందే ... దొర మహా పకడ్బందీగా ప్రహారీకట్టించాడు..." కనకయ్య భయపడుతూనే పానకాలును ప్రశంసించాడు. ఆంజనేయులు వణికిపోతున్నాడు. అందరూ అతని వైపుకే చూస్తున్నారు.

"పోరా... దొరమాట వినపడ్డంలా..." లోకం ఆంజనేయులు వైపు చూశాడు.

"ఎట్టపోయేది దొరా... కాసేపాగుతే బాందారి ఉదే పోద్దిలే దొరా..." ఆంజనేయులు అన్నాడు.

కొన్ని క్షణాలు గడిచాయి.

"ఆఁ అది అక్కడే కూర్చుంది కదిలేట్లు లేదు. పడగవిప్పి బుసలు కొడుతూంది..." కనకయ్య అన్నాడు.

"అవును... ఈ పామును వాళ్ళుగానీ మన మీదకు పంపలేదు గదా..." మెరుపులాంటి ఆలోచనను బయట పెట్టాడు లోకం.

"కావచ్చు... కావచ్చు..." వంత పలికారు అందరూ.

"అంతేనంటారా..." భ్రుకుటి ముడివేసి అన్నాడు పానకాలు.

"ఇంకా సందేహమా... మామూలు పామైతే తనదారి తాను పోయేది మనపైపే చూస్తూ పడగ విప్పి ఎలా ఆడుతూందో" లోకం తన ఆలోచనకు బలం పోసుకుంటున్నాడు.

"అది ఎవరి మీదికో ఉరికేట్టే ఉంది... చూస్తుంటే..." కనకయ్య రెండడుగులు వెనక్కివేశాడు. గడ్డివామిలోని గడ్డి పరాచికాలాడితే కెవ్వుమని పామే కరచినంతగా అరిచాడు.

పానకాలు చేతిలోని విస్కీగ్లాసు ఎగిరి పడింది. 'ఛ ఇదొక పీడ మధ్య...' మహాయాతన పడుతున్నాడు. కోపంగా నడికొప్పుమీదికి చూశాడు.

"అది కదల్నే లేదు...ఎలా ఆడుతూందో... పడగ విప్పి..." లోకం చెమటను కండువాతో అద్దుకొంటూ అన్నాడు.

"మనలో ఎవరిదో ఒకరి ప్రాణం తీసుకుగానీ వచ్చేట్టు లేదు." కనకయ్య భయపడుతూ అన్నాడు. అందరూ త్రాగిన మత్తులో చిత్తయి తోచినట్లంటున్నారు.

"ఎవడూ అవసరానికి పనికిరాడు. ఎప్పుడైనా చచ్చేదేగా అట్లా వణికి చస్తారెందుకు...?" పానకాలు వణుకుతూనే అన్నాడు. పైకి ధైర్యంగా ఉన్నట్లు కనపడాలని మీసం సవరించుకుని అందరినీ చూశాడు. 'తగలెట్టండి లేకపోతే.' అరిచాడు.

క్షణంలో గడ్డిచుట్టలు చుట్టి ముట్టించి రెండు వైపులా పాకకు నిప్పుపెట్టారు.

"హమ్మయ్య ..." అనుకున్నాడు ఆంజనేయులు. పోవలసిన ప్రాణం పోనంత సంబర పడిపోయాడు.

"మాట జారానో లేదో అప్పుడే అంటించేశారూ పానకాలు గొణిగాడు.

"అంత అంటుకుంటున్నా అది కదలదేం" అన్నాడు లోకం.

అందరూ పరిశీలనగా చూశారు.

"పామూ కాదూ గీమూ కాదు..." కనకయ్య సాగదీశాడు.

"అవును దొరా— మొన్నె అక్కడా కులు పోతే కొత్త ఆకులు తెచ్చి కప్పా..." అంటూ నోరు తెరిచాడు ఆంజనేయులు.

"ఏడవలేక పోయావ్ చవటా చవటని ఆ మాట ముందేఏడవక్కర్లా..." పానకాలుకస్సుమన్నాడు. "నిక్షేపంలాంటి సావడిని బూడిద చేశావ్..."

"అదేంటి బాబూ నన్నంటాడు..." ఆంజనేయులు భయంభయంగా అని పానకాలు కాళ్ళు పిసకడం మొదలెట్టాడు. "అందరూ పామే అన్నారుగా..." అంటూ.

"ఛ..వెధవ..." కాలు విదిలించాడు గట్టిగా పానకాలు.

"నిజంగా పామే అనుకున్నాం... ఎంతవిచిత్ర లోకం అనుకున్నాడు.

జరిగిన ఘటన అందరికీ ఆశ్చర్యం కలుగజేస్తున్నది.

మంటలు తాటి ప్రమాణాన్నంటుకున్నాయి.

"ఢాం...ఢాం..." బాణాసంచా ప్రేలి పోతున్నది. గడ్డివాము అంటుకుంది.

అందరి ప్రాణాలు పైపైనే పోయేట్లున్నాయి. ఒకరిమొహాలొకరు చూసుకుంటున్నారు.

"బాణాసంచా పాకలో అటకమీద ఉన్నసంగతే మరచాం..." కనకయ్య అటోదిటో మన్నాడు. "ఎలాగైనా గెలుస్తాం పండుగ చేసుకోవచ్చునని ముందే జాగ్రత్త పడ్డాను."

"అవును... మన గ్రహచారం బాగాలేదు..." లోకం గుండె బాదుకున్నాడు.

బాణా సంచా మంటలను నలువైపులా ఇష్టం వచ్చినట్లు వెదజల్లుతున్నది,

దిక్కుతోచక తలలు బాదుకుంటున్నారు. ఒకరి మీద మరొకరు తిట్లప్రయోగం చేసుకుంటున్నారు,

ఎలాగో అయిందేదో అయింది... మనల్ని చంపడానికి ఆ రామయ్య పార్టీవారు చేయించిన పని అని బనాయిస్తేనో... లోకం ఆస్థితిలోనూ దురాలోచనలతో దిగజారిపోతున్నాడు. ఒక అన్యాయి జయ మంటూ లోకం మొహాన్ని కొట్టుకుంది.

# '...సామాన్యుణ్ణి'

— 'శ్రీశైలనాథన్'

నేను సామాన్యుణ్ణి
ఏడ్వలేక నవ్వుతున్న వాణ్ణి
నా బ్రతుకే భారం
ఈ జీవితమే కానసం –
తెగని బంధాల సలకెళ్ళతో
తరగని సంసార కూపంలో
సతమత మవుతున్నాను
చెప్పుకోలేక సిగ్గుపడుతున్నాను –
పెరుగుతున్న బరువు బాధ్యతలు
వెక్కిరిస్తున్నాయి నన్ను.
పరువుకోసం తప్పదు అప్పు
అయినా నిండదు కడుపు –
ప్రతి క్షణం ఒక యుగంగా
ప్రతి నిత్యం ఒక గండంగా
సాగుతున్న ఈ జీవితంలో
నిట్టూర్పుకైనా చోటులేదు –
ఇంకా ఎందుకీ బాధ్యతలు
ఎవరి నుద్ధరించటానికి ?
ఈ మ్రోడువారిన మనసు
వడలిపోయిన వయసు –
బలిసిపోయిన సంఘంలో
ఇంకా ఎందుకీ బ్రతుకు –
పగిలిపోతున్న హృదయాన్ని
పదిలపరిచే నాథుడెవరు ?
నలిగిపోతున్న జీవితాన్ని
నమ్ముకొనే మిత్రుడెవరు ? –
నవ్వలేక ఏడుస్తున్న సామాన్యుణ్ణి
హృదయ వేదన నివేదిస్తున్న అర్భకుణ్ణి
విధి నెదిరించలేని అశక్తుణ్ణి –

అమ్మో, అరిచాడు అతడు.

ఒక ప్రక్క చస్తున్నా ఇంకా పొడుబుద్ధులే.. ఒక అనుచరుడు అసహ్యించు కున్నాడు.

"అవును... లోకం చెప్పిందే కరక్టు... అలాగే చెయ్యాలి. అందరూ ఒక మాట మీద ఉండాలి..." పానకాలు శాసించాడు. ఒక అవులు పేలి అతని కాళ్ళనుంచి దూసుకుపోయింది. అతని పంచె అంటుకుంది. "బాబోయ్..." అంటూ పంచె విప్పి మునగ దీసుకున్నాడు.

"అయ్యో... బాబోయ్..." ఆంజనేయులు గోల్లుమంటున్నాడు. మంటలు దాహంతో ఉన్నట్లు నాలుకలు చాస్తున్నాయి.

ఊరి జనమంతా పరుగు పరుగున వచ్చారు. ఇసుక చల్లేవాళ్ళు. ఇసుక చల్లుతుంటే నీళ్ళు చల్లేవాళ్ళు నీళ్ళు చల్లుతున్నారు.

పానకాలుతో సహా అందరూ స్పృహ తప్పి పడిపోయారు. దాదాపు అందరికీ గాయాలు బాగానే తగిలాయి.

గాలి జోరుగావుంది. ఇరుగు పొరుగు ఇళ్ళకూ, గడ్డివాములకు మంటలు వ్యాపించాయి. ఎటు చూచినా ఆర్తనాదాలు, ఏడుపులు.

హృదయ విదారకమైన ఆ దృశ్యం చూడ లేక చందమామ మబ్బుల్లో దాగొన్నాడు.

పిళ్ళ కారొచ్చేసరికే చాలా ఇళ్ళు, పశుగ్రాసం బూడిద అయిపోయాయి. ఇద్దరు ముగ్గురు అగ్నికి బలయ్యారు. అనేకమంది రకరకాలుగా గాయ పడ్డారు.

కొందర్ని ఆసుపత్రికి తీసుకెళ్ళారు.

మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చే సరికి తెల్లవారింది.

ఉదయభానుడు నిన్న బాగున్న ఊరు ఇవాళకి బూడిదయిందేమా అని విస్తుపోయి చూస్తున్నాడు.

ఏమయితేనేం ఎన్నికలే తమ ఊరు బూడిద కావడానికి కారణమన్న అభిప్రాయానికి ఆ గ్రామస్తులంతా వచ్చారు. ఇదంతా రామయ్య బృందం చేసిన పనేనా? అన్న అనుమానం కొందరికి కలిగింది. అయితే వారు మంటలను ఆర్పడానికి చేసిన సాహసం చూచినవారుమాత్రం 'అలా జరిగి వుండదని' అనుకున్నారు.

ఎవరికి తోచింది వారు అనుకుంటున్నారు.

కాలిన తమ తమ ఇళ్ళముందు కూర్చుని ఏడ్చే వాళ్లు ఏడుస్తున్నారు, ఇలా జరగడానికి కారకులైన వారిని సంబోధిస్తూ వచ్చిన తిట్లతో శాపాలిస్తు పెడుతున్నారు.

ఇళ్ళుకాలిపోయినవారి కుటుంబాలకు రామయ్య, అతని అనుచరులు భోజనం ఏర్పాట్లు చేస్తున్నారు.

రకరకాల వార్తలతో, ఊహలతో, భయాందో ళనతో ఊరంతా ఉడికిపోతున్నది.

ఆసుపత్రిలోవున్న పానకాలును పరామర్శించి మంచి చెడు విచారించడానికి రామయ్య వెళ్లాడు.

కట్లతో మంచంమీద పడుకుని వున్న పాన కాలు పోలీసు ఇన్‌స్పెక్టరుతో అస్పష్టంగా చెపు తున్నాడు. అతను చెప్పే ధోరణి నమ్మకం కలి గించేట్లుంది.

"నమస్కారం పానకాలుగారూ! ఎలావుంది? ప్రమాదం ఎలా జరిగిందో అంతు చిక్కకుండా వుంది." రామయ్య అంటూ దగ్గరగా వెళ్ళాడు.

"పాము... పాము... పాము..." పానకాలు కెవ్వుమన్నాడు.

"మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాం." ఇన్‌స్పెక్టరు రామయ్యతో అన్నాడు.

" 'పాము...పాము' అంటున్నాడు, ఏమిటో చూడండి ముందు." రామయ్య నవ్వుతూ ఇన్‌స్పెక్టరుతో అన్నాడు.

రామయ్యకి జరిగినదంతా తన మీదకే తోస్తారన్న అనుమానంకలిగినా మరీ అంత దుర్మార్గానికి ఒడిగడతారా అని సమాధానపడడానికి ప్రయత్నించి వున్నందున 'అరెస్టు' వార్త మరీ అంత షాకులా తగల్లేదు. అయినా ఆశ్చర్యపడ్డాడు.

"అవును, పాము పామంటున్నారేమిటి?" ఇన స్పెక్టరు ప్రశ్నించాడు పానకాలును.

"ఆఁ ఊఁ" అని నాలుక కొరుక్కుని మూలిగేడు పానకాలు.

"ఈ కేసుకు ఆధారం, మూలమూ ఆ 'పామే'. ఇన్‌స్పెక్టరుగారూ నోటు చేయండి పానకాలు అన్న మాటలు. అనవసరంగా నామీద బనాయి స్తున్నారు. మనుషులు ఎంతకి దిగజారిపోయారు" రామయ్య అన్నాడు అసహ్యంగా.

"అవుననుకోండి. అయినా మేమేం చేస్తాం చెప్పండి. సాక్ష్యాధారాలనుబట్టి పోవలసినవాళ్ళమే గదండీ" రామయ్యతో ఇన్‌స్పెక్టరు అని 'ఇందులో ఏదో రహస్యం వుంది. పాము...పాము. బయ టికి లాగాలి.' తనలో తానే అనుకున్నాడు.

ఇన్‌స్పెక్టరు, రామయ్య వెళుతుంటే "ఇక మీకు తిరుగులేదు. పానకాలుగారూ ..." లోకం అన్నాడు, "నాగేంద్రుడు నా యిష్టదైవం. సమ యానికి ఒకదారి చూపాడు." సంతోషంతో.

"అవునవును. మనం ఇక గెలిచినట్లే...అబ్బా ఏది జరిగినా మన మంచికే నంటారు." కనకయ్య అన్నాడు. అంత బాధలోనూ సంతోషపడుతూ.

"అంతేనా—, గొడ్ల సావిడేగా పోతే పోయింది. పీడ పీడ తెలిగ్గా వదిలింది."

"భగవంతుడా నీ లీలలు ఏమి అద్భుతము,



# ప్రేమ-ప్రేమ-ప్రేమ

డా॥ జొన్నలగడ్డ వీరాస్వామి నాయుడు,
B. A., M. B. B. S., DPH DN.

ప్రేమ అనేదాన్ని ఒక భావంగా మానసికోద్రేకాన్ని మనోవికారంగా అర్థంచేసికొంటాం. ఇవన్నీ ప్రేమ అనే పదానికి సరైన అర్థాన్ని మోసుకరాలేవు. కాని ప్రేమలో మానసికోద్రేకం ఒక భాగంగా కనబడుతుంది. ప్రేమకు మానసికోద్రేకం అంత అవసరమయింది కాదు. మానసికోద్రేకానికి సహజ విజ్ఞానం కొంతవరకు అన్వర్తిస్తుంది. సహజ విజ్ఞానం మానసిక లోతుల్లోని మార్పులకు సంకేతములాంటిది. అయితే సహజ విజ్ఞానం జీవకోటికి సంబంధించినట్టిది. మానసికోద్రేకం స్వవిషయంలో ఏర్పడు కొన్ని సంఘటనల ఫలితం: ఒక పనిని నిర్వర్తించినప్పుడు సంతృప్తి కలుగుతుంది. ఏదైనా మనం చేసిన పనివలన కలిగే ఫలితం ఏమైనప్పటికీ, ఎట్లా వున్నప్పటికీ ఆ పని నిర్వర్తింపబడినప్పుడు ఒక విధమైన మానసిక భారం తొలగించబడి మనసు తేలిక పడుతుంది - ఫలితంలో సంతృప్తి ఒక మెట్టు ఎక్కువ పొందినప్పుడు సంతోషం కలుగుతుంది. ఈ సంతోషం శరీరమంతా వ్యాపిస్తుంది. సంతోషం భౌతిక మానసిక వాతావరణాల మధ్య ఒక సామరస్యాన్ని కలిగిస్తుంది. భయం, తత్సంబంధమైన ఉద్రేకం-యివి మనస్సు ఒక పరిస్థితికి సమన్వయ పడనప్పుడు ఏర్పడతాయి. బాధ, భయం, సంతోషం, సంతృప్తి ఈ జంటలు తోడు నీడల్లాంటివి.

పై సందర్భాన్ని బట్టి ప్రేమ బాధకు వ్యతిరేకమయినట్టిది. ప్రేమించడం నావకు రక్షణ కల్పించే లంగరు వంటిది.

ప్రేమించడమంటే- ఇంకో వ్యక్తితోపూర్తిగా ఐక్యత పొందినట్లు, దిగ్బంధాలన్నీ తెరిచినట్లు, ఒక వ్యక్తిత్వం తనకుగల సరిహద్దులను దాటి తన వునికిని విస్తరింప జేసుకోవడమే ప్రేమించడం ప్రేమించడమంటే సంపూర్ణత్వం పొందినట్లు, సౌభాగ్యం పొందినట్లు- అవి రెండూ సఫలీకృతమైనట్లు, హెచ్చు స్థాయిలోని ప్రేమోద్రేకాన్ని కామం అంటారు. కామంలో స్వీయం (Self) కూడా కోల్పోబడుతుంది.

ప్రేమ అనేది చూడ్డానికి చాలా స్వల్పంగా కనబడుతుంది. కానీ స్త్రీ పురుష సంయోగము ఈ నాటిదికాదు. ప్రేమను స్త్రీ పురుషుల సంయోగ దృష్ట్యా అర్థం చేసుకోవడమనేది. గడ్డు సమస్యగానే భావించాలి. ప్రేమ ఒక ఉన్నతశిఖరంలాంటిది. దాన్ని చేరుకోవాలంటె అచేతనాన్నుండి చేతనాన్ని పొందడమే.

ప్లేటో ద్విలైంగికత్వ పురాణ గాథ ఇలాసాగుతుంది :

ఒకరు యింకొక తన నిజభాగస్వామిని కలసినట్లయితే, వారికి కొలది సేపైనా విడిపోవడం బాధాకరం. జీవితాంతం కలసి వున్నట్లయితే, వారిరువురికి జీవితంలో కావలసిందేమిటో దెలియదు. అంత సంతోషం, అంత ఆనందం వారినెప్పుడూ కలిసి వుంచుతాయి. మరణమే వారి ప్రేమకు మంగళం పాడుతుంది. మళ్ళీపునర్జన్మలో ద్విలైంగికత్వాన్నే కోరుకుంటారు. కాని ఏకలైంగికత్వాన్ని పొంది విడివిడిగా వుండడానికి యిష్టపడరు.

"ట్రిస్ట్రామ్" ఇసల్ట్ అనే అభూత కల్పనా యితిహాసంలో అబిలార్ట్, హెలాయిస్ అనే వాళ్ళిద్దరూ ప్రేయసీ ప్రియులు. దేనిస్ అనే వ్యాఖ్యాత వాళ్ళిద్దరినీ ఆదునిక ప్రేమికులన్నాడు. ప్రేమ కర్మానుసారిణి అనేది గుడ్డి సిద్ధాంతం. అది పురాతన నమ్మకం. ట్రిస్ట్రామ్ ప్రేమ అనే భావాన్ని తీసుకుంటాడు. అప్పుడు ప్రేయసీ ప్రియులిద్దరూ ప్రేమను ప్రేమిస్తారు. వారు ఒకరినొకరు ప్రేమించరు. ప్రేమను ఒక వ్యక్తిగా భావించి ప్రేమిస్తారు. ప్లేటో ఉద్దేశ్యం కూడ యిదే—

## "ప్రేమ ప్రేమకోసరమే"

"ప్రేమించు ప్రేమకై" అధునికంగా ప్రేమకు అర్థం మారింది. 14 వ శతాబ్దంలో పెట్రాక్ అనే కవి "లారా" నుద్దేశిస్తూ ప్రేమ పద్యాలు రాశాడు. అందులో ప్రేమ భాష హృదయ భాషగా మారింది. అలాటిదే చాల సాహిత్యం బయలుదేరింది. వాటిలో "రోమియోజూలియెట్" మేలు బంతి. తెలుగులో నండూరివారి ఎంకి పాటలు ఆ కోవలోకి దూరినవే.

పురాతన రచయితలు ప్రేమికులను మత పురాణ సంబంధకులుగా చిత్రించారు. ఇప్పటి రచయితలు వారిని ఐహికానుబంధంగా జేసి చిత్రిస్తున్నారు. దిన పత్రికలు ప్రేమజీవుల దుర్మరణాలను గురించి ప్రచురిస్తున్నాయి.

ప్రేమను కవులే ఎక్కువగా వర్ణించారు. మానసిక శాస్త్రవేత్తలు, వేదాంతులు, కవుల రచనలనుండి కొన్ని ఉద్దేశాలు ఉదాహరణలు తీసుకొని కొన్ని సిద్ధాంతాలు తయారు చేశారు. అంతేకాని మౌలిక సిద్ధాంతాలు ఎవరూ తయారు చేసినవికావు. ఈ సిద్ధాంతకర్తలలో వేదాంతులు ఎక్కువగా కృషి చేశారు. అధునిక ప్రేమసిద్ధాంతాలన్నీ ప్లేటో సూత్రాలకు సంబంధించినవే. అవి అప్పుడు మరుగున పడివుంటె మానసిక శాస్త్ర వేత్తలు బయటకు తీసుకవచ్చారు.

వ్యక్తిలో గల ముఖ్యమైన విలువల్ని సారాంశాన్ని ప్రథమ దృష్టిలోనే గ్రహించడం ప్రేమకు గల ప్రథమాంశం. ఈ విలువకు రేటు కట్టడానికి వీలులేదు. వ్యక్తిలోగల గుణాలు మంచివి చెడ్డవి అని అంచనా వేసి విలువలు కట్టడానికి వీలులేదు.

---

ఏమి అద్భుతము...! మా పని ఎంత తేలిక చేశావ్..." కట్టు కట్టి వున్న చేతులు బాధ పెడుతున్నా లెక్కచేయక రెండు చేతులు జోడించాడు పానకాలు. అతని మోములో నవ్వు వెలుగు కదిలింది.

"పానకాలు పార్టీ —" అని లోకం అంటుంటే,

"జిందాబాద్ —" కనకయ్య అందుకున్నాడు పరమానందంతో.

అయితే ఆ గదిలోనే వీరి మాటలను రికార్డు చేయడానికి ఒక యంత్రం పని చేస్తున్నట్లు పాపం వారికి తెలియదు.

★



ఎస్. రమాదేవి, విజయవాడ - 11